తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
మంగళవారం 11 నవంబర్ 2025
పేజీలు : 8

## రహదారిని బాగు చేసుకున్న రైతులు



**టేకులపల్లి, నవంబర్ 10 (జనంసాక్షి):** పాలకులు, అధికారులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోకపోవడంతో వర్షాల మూలాన తమ పంట పొలాలకు వెళ్లే రహదారి పెద్ద పెద్ద గోతులు ఏర్పడడంతో నిత్యం ఆ దారిన వెళ్లడానికి రైతులు నరకం చూస్తున్నారు. టేకులపల్లి మండలంలోని మురుట్ల గ్రామ రైతులు తమ పంట పొలాలకు వెళ్లే రహదారిని బాగు చేసుకోవటానికి సమావేశమై రైతులందరూ కలిసి 40 వేల రూపాయలను సొంత ఖర్సులు వెచ్చించి రహదారి గుంతలు పూడ్చడానికి గ్రావెల్ తోలించుకొని చదును చేసుకున్నారు. ఈ ఏడాది అధిక వర్షాలతో రైతులు వేసిన పంటలన్నీ వరదల ఫాల్ అవ్వడం, పత్తి, వరి, మొక్కజొన్న తదితర పంటలు దెబ్బతినడంతో రైతులు అప్పుల ఊబిలోకి వెళుతున్న క్రమంలో ప్రభుత్వం కనీసం వారి రహదారులను కూడా మెరుగుపరచక పోవడంతో ఆ ఖర్చులు రైతులే భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇకనైనా పాలకులు, అధికారులు మండలంలోని రైతులు పంట పొలాలకు వెళ్లే రహదారులన్నీ మెరుగు పరచడానికి నిధులు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మురుట్ల గ్రామస్తులు కుంజా వీరభద్రం, ముదిగా సత్యం, మోకాళ్ళ జగన్, మూడీగా గణేష్, కృష్ణ, రాధాకృష్ణ, టి కృష్ణ, మేకల స్వామి, బండ సుధాకర్, సత్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.



### ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన టౌన్ ఏసీపీ

**ఖమ్మం( జనంసాక్షి):** వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి సందర్శించారు. సోమవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఏసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు,.%జజుచీూ% అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్‌లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

## హాలియాలో నేడు విద్యుత్ అంతరాయం

**హాలియా, నవంబర్ 10 జనంసాక్షి:** హాలియా టౌన్‌లో సెంట్రల్ లైటింగ్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు పనుల కారణంగా నేడు (మంగళవారం) హాలియా పట్టణ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడనునని విద్యుత్ శాఖ ఏఈ ధనరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33/11 కేవీ హాలియా సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 3:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు.. గృహ, వాణిజ్య పరిశ్రమల వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని కోరారు.

## అట్టహాసంగా నూతన ఇందిరమ్మ గృహప్రవేశం

### ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి



**కల్లూరు నవంబర్ 10(జనం సాక్షి)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంపురంలో పిట్టల శ్రీను దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహం అన్ని హంగులతో పూర్తి కావడంతో సోమవారం బంధుమిత్రులతో అటహాసంగా నూతన గృహప్రవేశం చేశారు. ముఖ్యఅతిథిగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సూచనల మేరకు జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు కార్యక్రమానికి హాజరై నూతన గృహప్రవేశం చేసిన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిట్టల శ్రీను దంపతులు ఎమ్మెల్యే మట్టా రాగమయి, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు పేద కుటుంబానికి చెందిన తమకు ఇందిరమ్మ గృహం మంజూరు చేయటంతో మిగతా 6లో

## జోనల్ క్రీడల్లో ప్రతిభ చూపిన గురుకుల విద్యార్థులు



**కారేపల్లి, నవంబర్ 10 (జనంసాక్షి) :** కారేపల్లి శ్రీకవిత ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న సాంఘీగ సంక్షేమ గురుకుల విద్యార్థులు జోనల్ స్థాయిలో క్రీడల్లో ప్రతిభ చాటారు. కారేపల్లిలో నిర్వహిస్తున్న జోనల్ క్రీడలు ,సోమవారం ముగిశాయి. ఈక్రీడల్లో గురుకుల విద్యార్థులు 30 మెడల్ సాధించి సత్తాచాటినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కందాల లిల్లీ తెలిపారు. 30 మెడల్స్‌లో గోల్డ్-11, సిల్వర్-14, బ్రాంజ్ మెడల్స్-5 తమ విద్యార్థులు సాధించనట్లు తెలిపారు. అండర్-17,19 విభాగాలలో అథెలిటిక్ ఓవరాల్ చాంపియన్ అండర్-19లో అథెలిటిక్ వ్యక్తిగత చాంపీయన్, అండర్-17 హ్యాండ్ బాల్ పోటీలో ప్రథమ, అండర్-14 విభాగం చెస్ పోటీలో ద్వితీయ బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.



## కొనుగోళ్లు చేపట్టాలని పత్తి రైతుల ధర్నా

### సీసీఐ కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని పత్తి రైతుల ధర్నా..

**గుర్రంపొడు నవంబర్ 10 (జనంసాక్షి)** నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండలం కొప్పోల్ గ్రామ పరిధిలో ఉన్న లలిత పరమేశ్వరి కాటన్ మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి పత్తి కొనుగోళ్లు చేపట్టాలని మండల రైతులు కొప్పోల్ చౌరస్తాలో దేవరకొండ నల్గొండ ప్రధాన రహదారిపై సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక రకాల కొర్రీలు పెట్టి జిల్లాలో 25 పత్తి మిల్లులు ఉండగా కేవలం 9 మిల్లులలో మాత్రమే సీసీఐ కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని వారు ఆరోపించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలోనే ఒకే ఒక పత్తి మిల్లు కొప్పోల్ లో ఉందని, కానీ ఇప్పటివరకు అది ప్రారంభించకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించి ఒక్కో క్వింటాకి రూ. 2500 నుంచి 3000 వరకు నష్టపోతున్నారన్నారు. ధర్నా అనంతరం నల్గొండకు వెళ్లి మిగతా 6లో

## సులానగర్ రైతులకి ఇంకెంతకాలం

# ఈ నరకం

- గ్రామానికి అనుసంధానమైన రహదారులన్నీ అస్తవ్యస్తం
- బురదలో కూరుకుపోతున్న పట్టించుకోరా
- చేనుకి ఎరువు కట్టలు తీసుకెళ్లలేం
- పండించిన పంట ఇంటికి తెచ్చుకోలేం
- అమ్మో ఆ రోడ్డుకు రాలేం అంటున్న కూలీలు
- ఎమ్మెల్యే, కలెక్టర్ గారు రైతుల గోస పట్టించుకోండి

**టేకులపల్లి, నవంబర్ 10(జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి 12 కిలోమీటర్లు, టేకులపల్లి మండలానికి మూడు కిలోమీటర్లు సమీపంలో ఉన్న సులానగర్ గ్రామం రైతులు, ప్రజలు ఏ పాపం చేసుకున్నారో గాని, ఈ గ్రామం నుండి ఇతర గ్రామాలకు అనుసంధానమైన గ్రామ రహదారులు దశాబ్దాల కాలం నుండి రహదారుల దుస్థితి ఎంత అధ్వానంగా ఉందంటే మిగతా 2లో



# అందెశ్రీ గారి అకాల మరణం

## తెలంగాణ సమాజానికి తీరని లోటు : జాజుల

మిర్యాలగూడ నవంబర్ 10 (జనంసాక్షి) ప్రముఖ కవి,రచయిత అందెశ్రీ అకాల మరణం పట్ల బీసీ సంక్షేమ సంఘం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయన పార్థివ దేహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. లాలాపేట జీహెచ్ఎంసీ స్టేడియంలో అందెశ్రీ పార్థివ దేహానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన అక్షరాన్ని ఇంధనంగా మరలచి ప్రజల్లో నిత్య చైతన్యాన్ని జ్వలింపజేసిన గొప్ప యోధుడు అందెశ్రీ అని నిత్యం పేదల పక్షాన గుర్తుగా వినిపించిన నిస్వార్థ మట్టి మనిషి అని తెలంగాణ రాష్ట్ర గీతం అయిన జయ జయ తెలంగాణ జననీ జయ కేతనం నిత్యం ప్రజల్లో గుండెల్లో ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ స్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వరికుప్పల మధు,బండి గారి భరత్ తదితరులు కూడా ఉన్నారు.



## కాంగ్రెస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో

# అందెశ్రీ కి ఘన నివాళి

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్



భువనగిరి, నవంబర్ 10 (జనంసాక్షి)

పట్టణం ప్రిన్స్ చౌరస్తా నందు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో అందెశ్రీ కి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం నందు మాట్లాడుతూ అందె శ్రీ చరిత్ర తెలంగాణ రాష్ట్రం మరువలేని ఆయన యొక్క పోరాట ప్రతిమ అంకుటిత అన్యాయమవుతున్న తెలంగాణ రాష్ట్రంపై విప్లవాత్మకమైన పాటలతో చైతన్యం చేసి కాకతీయ యూనివర్సిటీ ఉస్మానియా యూనివర్సిటీ ఉవ్వెత్తున విప్లవ జ్వాలలు ఆయన గానంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి చేసిన సేవ మరువలేనిది వచ్చిన తెలంగాణ తెలంగాణ బతుకులు మారుతాయని 1200 మంది బలి దానాలపై కొంతమంది నిరంకుశ పాలనతో మళ్లీ తెలంగాణ ఆగమవుతుందని టీఆర్ఎస్ ప్రభుత్వం పై అనేక రకాల విమర్శలు ఆయన పాటలతో చైతన్యపరిచాడు ఆయన స్ఫూర్తి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు మరువలేనిది జయ జయహే తెలంగాణ అనే గానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డి గౌరవించి తెలంగాణ రాష్ట్ర గీతంగా ఏర్పాటు చేశారు. ఎప్పటికీ మరువలేరు ఆయన జీవితం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అంకితం ఆశయాలకు ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా భావించాలి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ కార్యక్రమం నందు జిల్లా గ్రంథాల చైర్మన్ అవేజ్ చిస్తి, మాజీ మున్సిపల్ బర్రెజహంగీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్అధ్యక్షులు సామల రవీందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి మదార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇరపాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఆటపాటలతో అక్షరాభ్యాసం

### దామరచర్ల సిడిపిఒ చంద్రకళ





వేములపల్లి నవంబర్ 10 (జనంసాక్షి): ఐసిడిఎస్. దామరచర్ల ప్రాజెక్టుపరిధిలోని వేములపల్లి మండల కేంద్రం లోని ఎస్ఎస్సి క్యాంపు, తిమ్మా రెడ్డి గూడెం అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల సిడిపిఓ చంద్రకళ ముఖ్యఅతిథిగా పాల్గొని ఐకెపి గ్రామ సంఘం తల్లులు ,గర్భిణీ బాలింతల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ గ్రామంలో బాల్య వివాహాలు , శిశువిక్రయాలు , అక్రమ దత్తత జరిగిన, చట్టరీత్యా నేరమనిఅందుకు శిక్ష అర్హులు అవుతారని తెలియజేశారు. రెండో కాన్పు ఆడపిల్ల తల్లులకు మూడో కాన్పు ఆడపిల్ల తల్లులకు కౌన్సిలింగ్ ఇచ్చి అవగాహన కల్పించారు.. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు . మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రములకు పంపించాలని వారికి ఆటపాటల విద్య నేర్పించి ఎల్కేజీ, యూకేజీ పాఠాలు చెబుతారని తల్లులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజని , అంగన్వాడీ టీచర్లు శోభారాణి, నిర్మల తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## దీక్షా నియమాలను పాటిస్తూ దైవానుగ్రహం పొందాలి

సూర్యాపేట(జనంసాక్షి): అయ్యప్ప స్వామి మాలధారణ తీసుకున్న స్వాములు నియమాలు పాటిస్తూ మండల కాలం దీక్షను పూర్తి చేసుకొని దైవానుగ్రహం పొందాలని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు గురుస్వామి అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని శబరి నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో తనతో పాటు పలువురు భక్తులు అయ్యప్పస్వామి దీక్ష తీసుకున్నారు.గురుస్వాములు మారం సాయి వెంకటేశ్వరరావు, జెపిటి స్వామి, రాచకొండ దేవయ్య, నారాయణ వెంకట్ రెడ్డి, నరేందర్ నాయుడు, దుర్గాప్రసాద్ సహకారంతో ఆలయ పూజారి సతీష్ శర్మ మాలధారణ చేశారు.ఈ కార్యక్రమంలో సిద్దప్ప స్వామి, సుంకాని శ్రీనివాస్, గిరి గౌడ్, ముంతా శ్రీనివాస్,గుండేటి లక్ష్మణ్,గుణగంటి శ్రీనివాస్, రమేష్, కరుణాకర్, నాగయ్య, మహేష్, సైదులు, జీవన్, మధుకర్ రెడ్డి, వినాయక, నరేందర్, లింగారెడ్డి, సాయిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న ఉచిత కంటి వైద్య శిబిరం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) : జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 12న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట యూనిట్ అధ్యక్ష , కార్యదర్శులు దండ శ్యాంసుందర్ రెడ్డి, సుదగాని నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ కంటి హాస్పిటల్ సూర్యాపేట వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సులానగర్ రైతులకి ఇంకెంతకాలం ఈ నరకం

ఇక్కడ ప్రజలు పడుతున్న గోస, నరకయాతన వర్ణనాతీతం. సులానగర్ నుంచి చింతలంక, ఇదే గ్రామం నుండి కోయగూడెం, మరొకవైపు తూర్పు గూడెం, ముత్యాలంపాడు వైపు వెళ్లే డొంక రహదారులన్నీ వర్షాకాలం వచ్చిందంటే శీతాకాలం పూర్తయ్యే వరకు కూడా ఆ రహదారులన్నీ మోకాళ్లోతు దిగబడుతూ బురదమయంగా మారి రైతులు నరకయాతన పడుతున్నారు. ఈ గ్రామం నుండి ఆ గ్రామం వరకు, ఆ గ్రామ నుండి ఈ గ్రామం వరకు రైతులు నిత్యం పంటచేలకు రావాల్సి ఉంది. ట్రాక్టర్లే దిగబడే పరిస్థితులు నెలకొని ఉండటంతో, ఎడ్ల బండ్లు, అరకలు తోలుకు వెళ్లడానికి రైతులు ఎన్ని అవస్థలు పడుతున్నారో అనుభవించే రైతులకే తెలుసు. రాత్రి సమయాలలో బోరు బావులు ద్వారా మిర్చి తోటలకు నీళ్లు కట్టడానికి వెళ్లాలంటే దేవుడు మీద భారం వేసుకొని వెళ్లే పరిస్థితులు, వారి బాధలు మాటల ద్వారా చెప్పలేము, అలాంటి దయనీయ స్థితిలో రైతులు కృంగిపోతున్నారు. రైతులు పలుమార్లు పాలకుల, అధికారుల ముందు ఎన్నిసార్లు మొరపెట్టుకుంటూ వేడుకున్నప్పటికీ పట్టించుకునే వారే కరువయ్యారు. గతంలో చింతల్ లంక నుండి సులానగర్ మీదుగా తూర్పు గూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం అధికారులు ప్రతిపాదనలు కూడా చేశారు. బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సిన చింతలంక, సులానగర్ రహదారికి అటు చివర ఇటు చివర సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై సుమారు వంద మీటర్ల వరకు సిమెంటు రోడ్డు పోసి చేతులు దులుపుకున్నారు. మండలంలో మారుమూల ప్రాంతాలు సైతం బీటీ రోడ్ల నిర్మాణాలు జరిగి రైతులు పంట పొలాలకు వెళ్లడానికి వారి వాహనాలు సైతం వారి చేల వరకు వెళ్తుంటాయి. ఈ గ్రామ ప్రజలు చేసుకున్న పాపం ఏంటో కానీ, వాహనాలు వెళ్లడం పక్కకు పెడితే నాలుగు నెలలు చెప్పులు లేకుండానే నడవాల్సిన పరిస్థితి. కూరుకుపోయే బురదలో పొలాల వద్దకు ఎరువు కట్టలు మోయాలి అన్న, పండించిన పత్తి బస్తాలు, ఇతర పంటలను ఇంటికి తెచ్చుకోవాలన్న రైతులు పడుతున్న బాధ వర్ణనాతీతం. ఈ రోడ్ల దుస్థితిని చూసి కూలీలు సైతం ఆ రోడ్లకు మేము రాలేమంటూ వెనుతిరిగి పోతున్నారు. అధికార పక్ష నాయకులు, ప్రతిపక్ష నాయకులు, ప్రభుత్వ పాలకులు, అధికారులు రైతులను ఆకాశాన్ని ఎత్తే రైతు దేశానికి వెన్నెముక, రైతే రాజు, రైతు లేనిదే రాజ్యం లేదంటూ ఉపన్యాసాలకే పరిమితమవు తున్నాయి. సులానగర్ రైతులు, ప్రజల పరిస్థితులు చూస్తుంటే మూడు పర్యాయములు స్థానికులే ఎమ్మెల్యే లైనప్పటికి, అభివృద్ధి కోసం అధికార పార్టీలో చేరిన దశాబ్దాల కాలం నుండి



సులానగర్ నుండి ఇతర గ్రామాలకు అనుసంధానమైన రహదారులన్నీ ఇప్పటికీ అదే దుస్థితి. రహదారులతో నరకయాతన పడుతున్న రహదారులన్నీ అభివృద్ధి పరచాలని, ఎమ్మెల్యే, కలెక్టర్ రహదారులను సందర్శించి అభివృద్ధి పరచాలని సులానగర్ గ్రామ రైతులు వేడుకుంటున్నారు.

## రోడ్లపై వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

### సీఐకే ఆదిరెడ్డి



కనగల్, నవంబర్ 10 (జనంసాక్షి) ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద నిర్వహిస్తున్న దుకాణముల యజమానులు తమ పరిధి దాటి రోడ్లపై వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చండూర్ సీఐ కే ఆదిరెడ్డి వ్యాపారస్తులను హెచ్చరించారు. సోమవారం ధర్వేశిపురం ఆలయ పరిసర ప్రాంతాలను పర్యవేక్షిస్తూ వ్యాపారస్తులు తమ సరుకులను రోడ్లపైకి తెచ్చి అమ్మడంతో ట్రాఫిక్కు అంతరాయం కలగడంతో పాటు, భక్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి గుర్తు చేశారు. ఆలయ అధికారులు వారికి నిర్దేశించిన ప్రదేశాలలోనే వారి యొక్క వస్తువులను అమ్ముకోవాలని సూచించారు. సిఐ వెంట ఎస్సై కే రాజీవ్ రెడ్డి, ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్ రెడ్డి, ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి, సిబ్బంది కే ఉపేందర్ రెడ్డి, జై నాగరాజు, సిహెచ్ శ్రీకర్, వ్యాపారస్తులు ఉన్నారు.

# సిపిఐ 100 వసంతాల ముగింపు బహిరంగ సభకు వేలాదిగా తరలుదాం

○ యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం నవంబర్ 10 (జనంసాక్షి)

సంస్థాన్ నారాయణపురం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో మంచాల సైదులు అధ్యక్షతన సీపీఐ మండల సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే సిపిఐ 100 వసంతాల ముగింపు బహిరంగ సభకు వేలాదిగా తరలి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు అనేక ప్రజా సమస్యలపై పోరాటపటిమను కొనసాగిస్తూ అనేక దశలలో ఉద్యమాలను నిర్వహించిన చరిత్ర ఎర్రజెండాకు మాత్రమే ఉందని అన్నారు. ప్రజా పోరాటాల ద్వారా సాధించుకున్న విజయాలను, అపయజాలను వీరుల త్యాగాలను, వారు నెరవేర్చిన ఆశయాలను నెమరు వేసుకుంటూ అమరుల త్యాగాల పునాదుల మీద పునీతమైన ఈ ఎర్ర జెండా నీడన పనిచేస్తున్న అనేక శ్రామిక జనావళికి చరిత్ర తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏకైక పార్టీ ఎర్రజెండేనని, నేడు సమాజంలో జరుగుతున్న అనేక పరిణామాలకు దిక్సూచి కమ్యూనిస్టులేనని తెలిపారు. మొన్నటికి మొన్న




అగ్రరాజ్యమైన అమెరికా లో కమ్యూనిస్టు నాయకుడిని ఎన్నుకొని మేయర్ గా గెలిపించి నిలబెట్టారని గుర్తు చేశారు. భవిష్యత్తులో కమ్యూనిస్టులు పరిపాలించే రోజులు అదే దగ్గరలో ఉన్నాయని పూర్వ వైభవాన్ని తెచ్చే దిశగా నేపాల్ కమ్యూనిస్టు పార్టీలు ఏ విధంగా అయితే ఏకమయ్యారో.. అదే విధంగా భారత దేశంలో కమ్యూనిస్టులు ఏకమైనట్లయితే తిరుగుండదని అన్నారు. ఈనెల 19న సిపిఐ 100 వసంతాల సందర్భంగా సంస్థాన్ నారాయణపురం కు విచ్చేస్తున్న ప్రచార జాతకు అపూర్వ స్వాగతం పలికి విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ ,సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు మంచాల జంగయ్య, సుర్వి నరసింహ, పల్లె మల్లారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, సిపిఐ పార్టీ శాఖ కార్యదర్శులు కొప్పు సుధాకర్, కొర్ర శంకర్, గుండు నరసింహ, బద్దుల పెంటయ్య, నాను నాయక్, మోత్యా నాయక్, శ్రీను, మారగోని జంగయ్య, భీమనపల్లి గాలయ్య, మరియు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# నట్టల మందులు తాగించాలి

**జీఎంపీఎస్ గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ**

**సంస్థాన్ నారాయణపురం: నవంబర్ 10 (జనంసాక్షి):** వెంటనే గొర్రెల,మేకలకు నట్టల నివారణ మందులు తాగించాలని యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ డిమాండ్ చేశారు.సోమవారం ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నా లో ఆయన మాట్లాడారు.గొర్రెల మేకలకు గత రెండున్నర యేళ్ళ మూగజీవాలకు నట్టల నివారణ మందులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పశువుల దావకానలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేసి జీవాలకు మండల వద్దనే వైద్యం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం, నారాయణపురం మండల అధ్యక్ష కార్యదర్శులు గాజుల అంజయ్య, శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు జెనిగల యాదయ్య, గుణమోని ఐలయ్య,నాయకులు కుందారపు యాదయ్య,జక్కల యాదయ్య,బాతుక భగవంతు,దాసరి జంగయ్య,జనిగల శేఖర్, మల్లయ్య, వెంకటేశం, రాములు తదితరులు పాల్గొన్నారు.పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు.

## పాదూరి సుగుణమ్మకు నివాళులర్పించిన నాయకులు

**వేములపల్లి నవంబర్ 10 (జనంసాక్షి)**

సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి తల్లి పాదూరి సుగుణమ్మ ఇటీవల మృతి చెందడం జరిగింది.సోమవారం మిర్యాలగూడలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో సుగుణమ్మ ఆశీర్వచనకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మండలానికి చెందిన పలు పార్టీల నాయకులు హాజరై సుగుణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాదూరి శశిధర్ రెడ్డి ,పాదురి గోవర్ధనమ్మ, రెమిడాల బిక్షం, రేమిడాల పరశురాములు, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, కట్ట మల్లేష్ గౌడ్, బొంగర్ల వెంకటయ్య, షేక్ మౌలాలి, పుట్టల వీరయ్య, జేరిపోతుల ప్రసాదు,గుండు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# అందెశ్రీకి ఘన నివాళులర్పించిన టీజేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్

**భువనగిరి,నవంబర్ 10 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత ప్రముఖ కవిగా పేరుగాంచిన రచయిత అందే శ్రీ మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరనిలోటన్నారు . సోమవారం రోజున భువనగిరి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన రాసిన కవితలు, పాటలు తెలంగాణ భాష, సంస్కృతులకు అద్దం పట్టాయి. నిత్య జీవితంలోని కష్టాలను, ప్రకృతి అందాలు, మానవ సంబంధాలను ఆయన కవిత్వం కళ్ళకు కట్టినట్లు చూపింది."జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం" పాట తెలంగాణ ప్రజల గుండె చప్పుడు తెలంగాణ రాష్ట్ర సాధన లోఆయన పాత్ర చిరస్మరణీయము. ఆయన మరణం తీరని లోటు.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి ఫ



సియుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి వెంకన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ మరియు పాండు పాల్గొన్నారు.

# గీత కార్మికుల పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలి

**గీతా పనివారాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీజీ సాయిల్ గౌడ్ డిమాండ్**

**భువనగిరి, నవంబర్ 10(జనంసాక్షి)**

గీతా పనివారాల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావు కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి గీతా పని వారల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి సాయిల్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల జీవనాధారమైన కులవృత్తులలో కల్లు వృత్తి ప్రాచీనమైనదని ఒక ప్రధానమైన వృత్తిగా కూడా ఉన్నదని ఈ వృత్తిలో పేద వెనుకబడిన వర్గాలకు చెందిన లక్షలాదిమంది నిమగ్నమై తమ జీవితాన్ని కొనసాగిస్తూ పకృతి పానీయమును ప్రజలకు అందిస్తున్నారు అని అన్నారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత బొమ్మగాని ధర్మ బిక్షం గీతాపనివారల సంఘం ఏర్పాటు చేసి వారి సమస్యలను అధ్యయనం చేసి అనేక పోరాటాలు నిర్వహించి సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించిన నాయకులని అన్నారు.రాష్ట్రంలో ప్రమాదవశాత్తు చెట్లపైనుండి పడి మరణించిన మరియు వికలాంగులైన గీత కార్మిక కుటుంబాలకు ఇవ్వాల్సిన 13 కోట్ల రూపాయలు బకాయిలను



తక్షణమే ప్రభుత్వము విడుదల చేయాలని,గీత వృత్తిలో చనిపోయిన కుటుంబాలకు ఎక్సిగ్రేషన్ 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచాలని తాత్కాలిక గాయాలైన వారికి రెండు లక్షలకు పెంచాలని,మెడికల్ బోర్డు విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వ సివిల్స్ అసిస్టెంట్ సర్జన్ పర్యవేక్షణలో తాత్కాలిక శాశ్వత వికలాంగుల నిర్ధారణ సర్టిఫికెట్ పద్ధతి పునరుద్ధరించాలని, రాష్ట్రములో అన్ని టి ఎఫ్ టి సహకార సంఘాలలో చెట్టు గీసే గీత కార్మికులందరికీ సంపూర్ణ సేఫ్టీ కిట్స్ అందించాలని,గీత వృత్తి అభివృద్ధి సంక్షేమం కోసం సంఘ ప్రతినిధులతో ప్రభుత్వ అధికార స్థాయిలో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని, కల్లుగీత సహకార సంఘాలు టిఎఫ్టిలకు శాశ్వత లైసెన్సులు అర్హులైన అందరికీ గుర్తింపు కార్డులు సభ్యులకు ఉచితంగా వృత్తి పరికరాలు బైకులు దుకాణాలకు ఏర్పాటుకు గ్రామాలలో 100 చదరపు గజముల స్థలము పట్టణంలో 2000 గజాల చదరపు గజముల స్థలాలను కేటాయించాలని వాటి నిర్మాణానికి తగు ఆర్థిక సహకారం అందించాలని,ప్రతి సొసైటీకి టిఎఫ్టి లకు గ్రామాల పునాదిగా వన పెంపకమునకు 560 జీవో ప్రకారం 5 నుండి 10 ఎకరాలకు పెంచి ప్రభుత్వ భూమిని ఇవ్వాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో గీతా పనివారల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ గీతా పనివారాల సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గోదా శ్రీరాములు జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య ప్రధాన కార్యదర్శి పబ్బు యాదయ్య జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి ఏషాల అశోక్, నాయకులు పుట్ట రమేష్, అన్నెపు వెంకట్, గనబోయిన వెంకటేష్, సామల శోభన్ బాబు, దాసరి లక్ష్మయ్య, పందుల యాదగిరి ఎర్ర రమేష, బత్తిని నరేష బాలగోని సత్యనారాయణ, బోలగాని లక్ష్మీనారాయణ, సీసా కృష్ణ,గాజుల బాలరాజు, నేతి కృష్ణయ్య, వీరమల్ల యాదయ్య, పులిపలుపుల మల్లేష్, జక్కర్ల వెంకటేష్, జిల్లా వెంకటయ్య, భీమవరం నరసింహ, బత్తిని శ్రీనివాస్, గుండు వెంకటేష్, బోలగాని జహంగీర్, తాళ్లపల్లి వెంకటయ్య, పల్లె వెంకన్న, సుదగాని వెంకన్న,దుర్గా పతి నరసింహ , గోపగాని రాజు తదితరులు పాల్గొన్నారు.



# కరాటే పోటీలలో.. ప్రతిభ చాటిన త్రివేణి విద్యార్థులు

**ఖమ్మం, (జనంసాక్షి) :**
వరంగల్ నగరంలో ని కీర్తి గార్డెన్స్ లో జరిగిన సౌత్ ఇండియా %ఔఖీూఖూ% కరాటే ఛాంపియన్షిప్ 2025 లో త్రివేణి పాఠశాలకు చెందిన కీర్తన కట ఈవెంట్ లో మొదటి స్థానం, స్టాలిన్ కుమితే ఈవెంట్ లో మొదటి స్థానం మరియు కట ఈవెంట్ లో ద్వితీయ స్థానం, చరిత్ జోయల్ కటా ఈవెంట్లో ద్వితీయ స్థానం సాధించారు. పోటీలలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు కర్య్కులర్ మరియు కోకర్య్కులర్ విషయాలలో తమ ప్రతిభ కనబరిచి ఎల్లప్పుడు ఉత్తమ ఫలితాలతో ఉన్నత స్థానంలో నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా, కరాటే మాస్టర్ వీరన్న, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జనంసాక్షి ఎఫెక్ట్

# సౌజన్యకు దాతల ఆర్థిక సహకారం



**మునగాల, నవంబర్ 10 (జనంసాక్షి):** గత 6న జనంసాక్షిలో ప్రచురితమైన 'పేదింటి దళితబిడ్డ చదువులో రాణి' అనే శీర్షికతో సోమవారం స్పందన లభించింది. వివరాల్లోకి వెళ్తే, పేదింటి విద్యా కుసుమం ఎంబిబిఎస్ లో స్టేట్ ర్యాంక్ సాధించిన సౌజన్యకు కానిస్టేబుల్ రాజుల నరేష్ యాదవ్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. దాతలు మానవత్వంతో ముందుకు రావాలని, చదువుల తల్లిగా రాణిస్తున్న సౌజన్య కోసం సహాయం చేయదలచిన వారు సౌజన్య ఫోన్ పే నెంబర్ 8332875420 కు పంపాలని పోలంపల్లి సతీష్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తండ్రి లంజపల్లి నాగరాజు, సురగాని పరశురాం నవీన్ , నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కళలను కాపాడుకుందాం

## ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి



**మర్రిగూడ, నవంబర్ 10 (జనంసాక్షి)** ప్రజా కళలను కాపాడుకుందాం అని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. ప్రజానాట్యమండలి మర్రిగూడ మండల మూడవ మహాసభ గడ్డం రాంబాబు అధ్యక్షతన జరిగింది. కవి రచయిత అయిన అందెశ్రీ గారికి నివాళులర్పించి మహాసభ నిర్వహించారు. ఈ మహాసభ కి ముఖ్య అతిథులుగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పాల్గొని మాట్లాడుతూ సప్తర్ అస్మి అంజన్న వారసులుగా ప్రజా కళల్ని పరిరక్షించాలని గ్రామైన ప్రాంతాల్లో ప్రజా కళలని కళాకారులని ఆదరించాలని ప్రజా సంస్కృతి పరిరక్షించాలని ఆయన అన్నారు. నేడు సోషల్ మీడియాలో వస్తున్న విష సంస్కృతికి ప్రభావితమై యువతి యువకులు చెడు దారుణ పయనిస్తున్నారని వాళ్ళని చైతన్యవంతం చేయడానికి ప్రజానాట్యమండలి ఆట ఈ పాటై ముందుకు నడుస్తా ఉందని ప్రజానాట్యమండలి కాలా కాల కోసం కాదు కల ప్రజల కోసం అనే నినా నినాదంతో నాటి స్వాతంత్ర ఉద్యమం నుండి వీర తెలంగాణ సాయుధ పోరాటం వరకు పాటని తుటగా మలిచి ప్రజల చైతన్యానికి నడుం బిగించిందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం మతోన్మాద విశ్వసంస్కృతిని ఎక్కించాలని వివిధ రూపాల్లో ప్రమాదకరంగా ముందుకు వస్తుందని దానికి ఎదురుకోవడానికి ప్రజా కళాకారులు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. రైతాంగ గిట్టుబాటు ధర కై కార్మికుల కనీస వేతనాలపై మహిళలు పై జరుగుతున్న దాడులు హత్యలు అత్యాచారాలపై పాటల ద్వారా ఆటల ద్వారా పల్లె సుద్దుల ద్వారా ప్రజలని మేల్కొల్పుతుంది ప్రజానాట్యమండలని తెలిపారు. ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలు డిసెంబరు 6, 7 తేదీలలో మాడుగులపల్లి మండల కేంద్రంలో సంస్కృతి ఉత్సవాలు ప్రజానాట్యమండలి మహాసభలు ప్రజా కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాంబాబు,ఏర్పుల ఎల్లయ్య, ఏరుకొండ రాఘవేంద్ర, ఏ కవిత, వడ్డీ లోకేష్, వడ్డే హరికృష్ణ, నక్క ప్రమీల, బరిగల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం

## అంతర్రాష్ట్ర బోర్డర్ వద్ద ఉదయం పోలీస్ నాకాబంది

## వాహన తనిఖీలు చేసిన పోలీసులు..



**అశ్వరావుపేట నవంబర్10,(జనంసాక్షి):** డ్రగ్స్ వినియోగం మరియు రవాణాపై నియంత్రణ చర్యలు వేగం పుంజు కున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న "చైతన్యం %-% డ్రగ్స్ పై యుద్ధం" కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విస్తృత నాకాబంది నిర్వహించబడింది. తెల్లవారు జామున 4 గంటల నుండి 6 గంటల వరకు సాగిన ఈ నాకాబందిలో వాహనాలను ఒక్కొక్కటిగా ఆపి పూర్తిస్థాయి తనిఖీలు చేశారు. ప్రతి వాహనంలోని ప్రయాణికుల వివరాలను సేకరించి, అనుమానాస్పద వస్తువులు ఉన్నాయేమో పరిశీలించారు. పోలీసులు ప్రధానంగా మత్తు పదార్థాల రవాణాపై దృష్టి సారించారు. పోలీసులు అంతర్రాష్ట్ర బోర్డర్ వద్ద మరియు భద్రాచలం రోడ్డులో పలు ప్రాంతాల్లొ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై యాయతిరాజు మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుంది. ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను సేవించినా, రవాణా చేసినా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. యువత భవిష్యత్తు కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచుగా కొనసాగుతాయి అని తెలిపారు.





# అన్ని దానాల కన్న అన్నదానం మిన్న

## మధిర సేవా సమితి సెక్రటరీ, సీనియర్ పాత్రికేయులు మువ్వ రామకృష్ణ..

**మధిర, నవంబర్ 10 (జనంసాక్షి):** ఆదరణ సేవా ఫౌండేషన్ లో మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మిట్టదొడ్ల నరసింహులు వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మిట్టదొడ్ల యాదగిరి, మిట్టదొడ్ల శివకృష్ణ ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు జరిగినది. ఈ సందర్భంగా మదిర సేవాసమితి ప్రధాన కార్యదర్శి, సీనియర్ పాత్రి కేయులు ముువ్వా రామకృష్ణ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్నా అనే సూక్తిని అనుసరించి ప్రతి ఒక్కరు అనాథల పట్ల సేవా భావం కలిగి ఉండాలని తెలిపారు. అనాథలకు సేవ లందించడంలో మధిర సేవా సమితి ఎప్పుడూ ముందుం టుందని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు తమ కుటుంబా ల్లో జరిగే కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలకు పేదలకు అన్నదానం నిర్వహించే సంస్థలకు ఇతోదికంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్ల పోతు ప్రసాదరావు, కుంచం కృష్ణారావు, సామి నేని రామనాథం, వందనపు శ్రీనివాసరావు, దాచేపల్లి ముత్యాలు, దొడ్డ శ్రీనివాస రావు, బత్తుల శ్రీనివాసరావు, గాలి ప్రసాద్,జల్లా రాధాకృష్ణ మూర్తి, వట్టే సైదులు తదితరులు పాల్గొన్నారు.









# అండర్14,17 జిల్లా స్థాయి కోకో క్రీడా విభాగంలో క్రీడాకారుల ఎంపిక

**పెనుబల్లి, నవంబర్ 10(జనంసాక్షి)**
పెనుబల్లి మండలంవి ఎం బంజర్ హైస్కూల్లో సోమవారంఅండర్ 14, 17జిల్లా స్థాయి బాల బాలికల కో కో క్రీడలఎంపిక పోటీలను నిర్వహించారు, ఈ పోటీ లకి 80 మంది బాలురు, 60 మంది బాలికలు పాల్గొన్నారు, ఎం ఈ ఓ ఎస్ సత్యనారాయణ, పిజికల్ డైరెక్టర్ బండి రాము సారథ్యంలో నిర్వహించడం జరిగింది,ఈ పోటీలలో జడ్పీహెచ్ఎస్ లంకపల్లి, కోంద్రుపాడు, లింగగూడెం, తాళ్లపెంట, పీజీ మోడల్ స్కూల్, టీజీఎస్ ఆర్డబ్ల్యూఎస్ అడవి మల్లెల టి జి బాయ్స్ కుప్పినగుంట్ల పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు, కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి పి.వి.రామారావు, మండల వ్యాయామ ఉపాధ్యాయులు అనంతలక్ష్మి , రవీంద్ర బాబు , అచ్యుత్ , నరసింహారావు, కైజర్, పాల్గొన్నారు ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 14 న జిల్లాస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనడం జరుగుతుంది.



**ఈ నెల 19న**

# మెగా జాబ్ మేక మేళా

**నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు - పాయం**

**100కి పైగా కంపెనీలు 4 వేల మందికి ఉద్యోగ అవకాశాలు**

**మణుగూరు,నవంబర్10 (జనంసాక్షి):** నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అన్నారు. సోమవారం ప్రజా భవన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగ యువతకు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం, అన్నారు.జాబ్ మేళా కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. జాబ్ మేళ 'ఈ నెల 19న భద్రాద్రి స్టేడియం, పివి కాలనీ, మణుగూరు నందు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాద్, బెంగళూరు, వంటి నగరాలకు చెందిన 100కి పైగా కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళా కు హాజరవుతారని తెలిపారు. మణుగూరులో 4,000 మంది పై చిలుకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని కోరారు.

**అర్హతలు..**
**10వ తరగతి, ఇంటర్ మీడియెట్ , ITI, డిప్లొమా**

# ప్రజావాణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ కె.సీతారామరావు**





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు.తేమ శాతం 17 రాగానే కాంటా వేసి లారీల ద్వారా మిల్లులకు ఎగుమతి చేయాలని, ట్యాబ్ లో నమోదు చేయాలని సూచించారు.ప్రతి కార్యాలయంలో ప్రజావాణిలో వచ్చే దరఖాస్తుల కొరకు ఒక రిజిస్టర్ ఏర్పాటు చేసుకొని, ప్రతి దరఖాస్తును నమోదు చేయాలని అన్నారు.దరఖాస్తు యొక్క స్టేటస్ ని లబ్ధిదారులకు తెలియజేయాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకు సంబంధించి 26 దరఖాస్తులు,ఇరిగేషన్ శాఖకు సంబంధించి 4, సంక్షేమ అధికారికి 3, ఎంపిడిఓలకు 2 మిగిలిన 9 దరఖాస్తులు ఇతర శాఖలకి సంబంధించి వచ్చాయని, మొత్తం 44 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.ఆ దరఖాస్తులను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకి పంపించటం జరిగిందని, వాటిని వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్,డిపిఓ యాదగిరి, డిఈఓ అశోక్,సీపీఓ కిషన్, డిడబ్ల్యూఓ నరసింహారావు, సంక్షేమ అధికారులు శంకర్, శ్రీనివాస్, నరసింహారావు, దయానందరాణి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, హౌజింగ్ పీడీ సిద్ధార్థ, జిల్లా స్పోర్ట్స్ అధికారి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానముద్ర ఈశ్వరునిగా భక్తులకు దర్శనమిచ్చిన పరమశివుడు

**సూర్యాపేట(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర దేవాలయం లో కార్తీకమాస వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్తీక మాసం సోమవారం సందర్భంగా శ్రీరామలింగేశ్వర స్వామి వారిని ఆలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ వివిధ రకాల ఫలాలతో ధ్యాన ముద్ర ఈశ్వరుడిగా అలంకరణ చేశారు.ధ్యానముద్రలో ఉన్న ఈశ్వరుడిని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకుని తరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అనంతుల గణేష్, రామలింగయ్య, ధర్మకర్తలు అనంతుల శ్రీనివాస్, అనంతల దుర్గాప్రసాద్, అనంతుల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల హొటల్ శ్రీ గ్రాండ్ ఎదురుగా నిర్వాహకులు ఏలుగూరి సూరి గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైదరాబాదీ అమృతుల్య టీ సెంటర్ ను ఏలుగూరి వెంకన్న, పద్మ సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు మాట్లాడుతూ వినియోగదారుల మన్ననలను పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని అన్నారు. పెద్ద పెద్ద నగరాలకు ధీటుగా అభివృద్ధి చెందుతున్న సూర్యాపేట పట్టణంలో హైదరాబాదీ అమృతుల్య వారి టీ,స్నాక్స్ కస్టమర్లకు అందించి ఆదరణ పొందాలని అన్నారు.యువత వ్యాపార రంగంలో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఏలుగూరి సూరి గౌడ్, నాయకులు పెండెం చంద్రశేఖర్, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, నేరెళ్ల మధు గౌడ్, చలిగంటి శ్రీనివాస్, మద్దెల యాదగిరి, చెరుకు ప్రసాద్, కుమ్మరికుంట్ల రాజు, నర్సింగ్ నాగరాజుగౌడ్, శ్రీకాంత్, శంకర్, నాగరాజు, షమీన్ ఖాన్, ఉపేందర్, వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో చైతన్యం కలిగించేవే రచనలు

**డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ అపురూప అమెరికా పుస్తకావిష్కరణ రచయిత లక్ష్మీనారాయణ**





**భువనగిరి,నవంబర్ 10 (జనంసాక్షి)** సమాజంలో రచనలు చైతన్య కలిగించే విధంగా ఉండాలని పలువురు వక్తలు అన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ రచించిన అపురూప అమరిక పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్ ఎస్ కే ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా సభకు హాజరైన పలువురు వక్తలు మాట్లా డుతూ సమాజంలోని మంచి చెడులను ఎప్పటి కప్పుడు రచనలను రచనలు ఎత్తిచూపాలని అన్నారు రచయితలపై ఎంత గురుతరమైన బాధ్యత ఉందని సమాజాన్ని మంచి వైపుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ గేయ రచయితగా వ్యాస రచయితగా అనేక అద్భుత మైన రచనలు చేస్తున్నారని అన్నారు అపురూప అమెరికానే పుస్తకం ద్వారా అమెరికాలోని అనేక అంశాలను ఆయన వివరించారని అన్నారు మానవ సంబంధాలతో పాటు అమెరికాలో ఉండేటటువంటి అనేక కోణాలను ఆయన స్పృశించారని అన్నారు ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కస్తూరి లక్ష్మీ నారాయణ రచన వ్యాసాన్ని అభినందించారు . లక్ష్మీనారాయణ కుమారులు కూతురు కూడా ఆయన అడుగుజాడల్లో ముందుకు నడుస్తూ వస్తున్నారని అన్నారు. వీరి కుటుంబంలో ఎక్కువ మంది డాక్టర్లు ఉన్నారని ఇటు వైద్యులుగా సమాజసేవకులుగా ఎంతో అద్భుతమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. తండ్రి మాటను అనుసరిస్తూ వారి పిల్లలు కూడా ఇదే రకంగా అనేక రకాల సేవా కార్యక్రమాల్లో ముందుకు కొనసాగడం తండ్రికి తగ్గ పిల్లలు అనిపించు కోవడం చాలా మంచి విషయమని అన్నారు. అనంతరం పుస్తక రచయిత డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇటు వైద్యరంగం లో సేవలందించడంతోపాటు సాయితేరంగంలో కూడా ముందుకు కొనసాగుతున్నారని అన్నారు అందరి అభిమానంతో ఆదరణతో తాను రచయితగా ముమ్మందు మరిన్ని రచనలు చేసేందుకు కృషి చేస్తున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా రచయిత లక్ష్మీనారాయణ తన పుస్తకాన్ని దేవసాని సుదర్శనం వజ్రమ్మ దంపతులకు అంకితం ఇచ్చారు ఈ సందర్భంగా రచయితను పలువురు సాహితీవేత్తలు స్థానికులు వివిధ రంగాల ప్రముఖులు శాలువాలతో సత్కరించి అభినందించారు. డాక్టర్ డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ ను ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాలతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే ఎల్ ఎన్ ప్రసాద్,డాక్టర్ సుచేత మైథిలి ,నరసింహారావు, ఆచార్య మసన చెన్నప్ప, డాక్టర్ పాండాల మహేశ్వర్ డాక్టర్ అంబటి చెన్న కృష్ణయ్య కె రామచంద్రారెడ్డి వాకిటి రాంరెడ్డి గజేంద్ర సుదర్శన్ నక్క శ్రీనివాస్ సోమ సీతారాములు రాచర్ల సత్యనారాయణ సోకం వేమన కృష్ణ,పలువురు సాహితి ప్రియులు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ లో ఖాళీ డే-వాచ్ ఉమెన్ పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

**తిరుమలగిరి (సాగర్) నవంబర్ 10 ,(జనంసాక్షి):** తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న డే-వాచ్ ఉమెన్ పోస్టుకు అర్హత కలిగిన మహిళల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎం ఈ ఓ కే శ్రీనివాస్ తెలిపారు. ఈ పోస్టు కు పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి, వయసు 40 సంవత్సరాల లోపు ఉన్న మహిళలు అర్హులన్నారు. నవంబర్ 11 నుంచి 13వ తేదీ లోపు పూర్తి బయోడేటాతో దరఖాస్తులు తిరుమలగిరి మానవ వనరుల కేంద్రం (ఎం.ఆర్.సి) లో సమర్పించాలని కోరారు.



# అందెశ్రీ లేని లోటు తీర్చలేనిది

## డాక్టర్ రామ్మూర్తి యాదవ్

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర సాధనలో అవిరళ కృషి చేసిన తెలంగాణ ఉద్యమ వాగ్గేయకారుడు, తెలంగాణ రాష్ట్ర గేయంతో పాటు ఎన్నో పోరాట, ఉద్యమ గేయాలను రచించి ప్రజలను పోరాటానికి సిద్ధం చేసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ, కళా సాంస్కృతిక రంగానికి, వారి కుటుంబానికి తీరని లోటని ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన ఓ సభలో తాను మాట్లాడిన విధానం, సమాజానికి స్ఫూర్తిని ఇచ్చే విధంగా ఉందని ఆనాడు అందెశ్రీ తనను ప్రశంసించారని గుర్తుచేసుకున్నారు.వైద్య వృత్తితో పాటు సామాజిక సేవారంగంలో కూడా రాణించాలని తనకు సూచించినట్లు తెలిపారు.అందెశ్రీ మరణం సమాజానికి తీరని లోటని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు.అందెశ్రీ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# లోక కవి అందెశ్రీకు ఘన నివాళులు

## అర్పించిన సుధా బ్యాంక్ పాలకవర్గం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర గీత కర్త, లోక కవి అందెశ్రీ ఆకస్మిక మరణం పట్ల సుధా బ్యాంక్ పాలకవర్గం సుధా బ్యాంక్ హెడ్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఘనంగా నివాళులు అర్పించారు.సుధా బ్యాంక్ పాలకవర్గంతో పాటు సూర్యాపేటకు చెందిన కవులు, అందెశ్రీ స్నేహితులు ఈ సభలో పాల్గొని తమ సంతాపాన్ని వ్యక్తపరిచారు.అందెశ్రీతో తమకు గల అనుబంధాన్ని, వారు రాసిన వేలాది పాటల్ని నెమరు వేసుకున్నారు.ప్రముఖ సాహితీవేత్త పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ గత మాసంలోనే సూర్యాపేటకు వచ్చి తిరిగి మళ్లీ వస్తానని మాట ఇచ్చారని,కానీ మాట నిలబెట్టుకోలేదని అన్నారు.ఇటువంటి ప్రజాకవి నూటి కో కోటికో ఆయా కాలాల్లో పుడతారని, మన కాలంలో పుట్టిన మహాకవి అందెశ్రీ అని చెప్పారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్, బ్యాంక్ డైరెక్టర్లు తోట శ్యామ్ ప్రసాద్, పటేల్ నరసింహారెడ్డి, ఏపూరి శ్రవణ్ కుమార్, అప్పం శ్రీనివాస్ , డాక్టర్ మీలా సందీప్, కవులు శీల అవిలేను, వీరాచారి, మనం వికాస వేదిక సభ్యులు గెల్లీ అంజన్ ప్రసాద్, చిట్టిపాక వీరయ్య, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## రైతు సమస్యలపై 13న చలో కలెక్టరేట్ - న్యూడెమోక్రసీ

**కారేపల్లి, నవంబర్ 10 (జనంసాక్షి) :**
తుఫాన్‌తో పంట పోయిన రైతులను ప్రభుత్వం అదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై.ప్రకాశ్ డిమాండ్ చేశారు. కారేపల్లి మండలం పేరుపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుఫాన్‌తో పత్తి, మొక్కజన్న, వరికి తీరని నష్టం కల్గించిందన్నారు. పత్తి పంట పూర్తిగా తుడిచిపెట్టుకపోయిందన్నారు. పంటలకు పెట్టిన పెట్టుబడులు రాని పరిస్థితిలో రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. కొద్ది పంట దిగుబడి తడిపోయి రంగు మారిందన్నారు. దెబ్బతిన్న పంట కొనుగోలుకు కొర్రిలు పెడుతున్నారని దీంతో రైతు అందోళన చెందుతున్నారన్నారు. ఈపరిస్థితిలో ప్రభుత్వం వెంటనే సర్వే చేసి రైతులకు పరిహారం అందించాలని కోరారు. పంటలకు భీమా సౌకర్యం కల్పించి ప్రకృతి వైపరీత్యాల నుండి కాపాడాలన్నారు. రైతాంగ సమస్యలపై ఈనెల 13న ఖమ్మం కలెక్టరెట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు కంచర్ల శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు అలెం గురవయ్య, చంద్రయ్య, సుగుణ, వై.జానకి, సత్యనారాయణ, చంద్రక్క, గురువమ్మ, కోరం గురవయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# హమాలి సంఘ నాయకుడు జగ్గాని రాజు మృతి

**కారేపల్లి, నవంబర్10(జనంసాక్షి) :**



కారేపల్లి హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు స్టేషన్ బజార్ హమాలీ జగ్గాని రాజు(56) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. సీఐటీయు సభ్యుడిగా చురుగా ఉండి రాజు మృతి పట్ల సీఐటీయు నాయకులు సంతాపం తెలిపారు. మృతదేహాన్ని సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, హమాలీ వర్కర్ యూనియన్(సీఐటీయు) గౌరవ అధ్యక్షులు ముక్కా సీతారాములు, అధ్యక్షులు ఆరెల్లిశ్రీరాములు సందర్శించి ఎర్రజెండా కప్పి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 32 సంవత్సరాలుగా పనిచేసినా ఎలాంటి ఆధారం లేక పోవటం, రోగానికి సరైన వైద్యం అందని పరిస్థితి ఉందన్నారు. హమాలీలకు సమగ్ర చట్టం లేకపోవడం వలన జీవితాలకు భరోసా కల్పించలేని దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీ కూలిపై ఆధారపడిన బాధతుని కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆధారం లేకుండా పోయిందన్నారు. హమాలి జగ్గాని రాజు మృతదేహానికి నివాళ్లు ఆర్పించిన వారిలో కారేపల్లి వ్యాపార వర్గాలు, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు కేతమళ్ల సారయ్య, ఆరెల్లి రమేష్, తిరుపతయ్య, సంపత్, కేతమళ్ల సైదులు, లాలయ్య, సీతారాములు తదితరులు ఉన్నారు.

# 23న ఖమ్మం కొత్తగూడెం జిల్లాల స్థాయిలో

## కళాకారుల వన సమారాధన

**మధిర నవంబర్ 10 (జనంసాక్షి):**



ఖమ్మం జిల్లా మధిర మండలం మాటూరుపేట శ్రీ సీ తా రా మాం జ నే య ం కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 23న మధిర మండలం ఆత్కూరు గ్రామంలోని అబ్బూరి రామకృష్ణ మామిడి తోటలో ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల స్థాయిలో వన సమారాధన ఏర్పాటు చేసినట్లు శ్రీ సీతారామాంజనేయ కళా పరిషత్ గౌరవాధ్యక్షులు పుతుంబాక శ్రీ కృష్ణ ప్రసాద్ అధ్యక్షులు గడ్డం సుబ్బారావు తెలిపారు. సోమవారం బంజారా కాలనీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2014న శ్రీ సీతారామాంజనేయ కళా పరిషత్ ను ఏర్పాటు చేసి, అప్పటి నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం కళాకారులకు వన సమారాధన, నాటక పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. వన సమారాధనకు రెండు జిల్లాల్లో ఉన్న కళాకారులందరూ హాజరై విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.



# కొనుగోళ్లు చేపట్టాలని పత్తి రైతుల ధర్నా

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటికి రైతులు వినతిపత్రం అందించారు. ఈ నెల 13 వరకు సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుగుడు లింగారెడ్డి,మాజీ ఎంపిటీసీ మామిడి పరశురాం,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొత్త నాగరాజు, భైరవోణి నగేష్, బొల్లం శంకర్,పొగాకు యాదయ్య,నిమ్మల వెంకట్ రెడ్డి,బొల్లం నరేష్, బొల్లం జాని, సిగం బాలకృష్ణ,పెద్దిరెడ్డి సాయి రెడ్డి, పొగాకు అశోక్, అయితరాజు చిన్న, నర్సింగ్ శ్రీధర్, పాలోజు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా నూతన ఇందిరమ్మ గృహప్రవేశం

తమ సొంతింటి కల నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతులకు,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,,కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉబ్బన రాంబాబు, మత్స్య సహకార సంఘం నాయకులు నడికొప్పుల నరసింహారావు మెరుగు కాళిదాసు బంధుమిత్రులు, మహిళలు పాల్గొన్నారు.

# సిపిఐ 100 ఏళ్ల శతజయంతి ఉత్సవాల ప్రచారం

## బెండాలపాడులో విస్తృత ప్రచారం



**చంద్రుగొండ, నవంబర్ 11 (జనంసాక్షి):**
సిపిఐ పార్టీ స్థాపన 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలను జయప్రదంగా నిర్వహించాలని కోరుతూ చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో సోమవారం విస్తృత ప్రచారం జరిగింది.
ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచార కరపత్రాలు పంపిణీ చేసి, ఖమ్మంలో డిసెంబర్ 26న జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. అలాగే సభ విజయవంతం కోసం విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు, చంద్రుగొండ మండల కార్యదర్శి బొర్రా కేశవరావు, జిల్లా సమితి సభ్యులు జడ శ్రీను, బెండాలపాడు శాఖ కార్యదర్శి కుర్సం రాములు, కుంజ నాగేశ్వరరావు, నారాయణ, వర్స రాములు, కుంజ నరేష్ తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిటిసి వీరస్వామికి సతీవియోగం

**వేములపల్లి నవంబర్ 10 (జనంసాక్షి):**



వేములపల్లి మండలం సల్కునూర్ మాజీ ఎంపీటీసీ కొమ్మనబోయిన వీరస్వామి సతీమణి సోమవారం ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న భారత రాష్ట్ర సమితి వేములపల్లి మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి శెట్టిపాలెం మాజీ సర్పంచ్ కట్టా మల్లేశ్ గౌడ్ వేములపల్లి మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్ ,రావులపెంట మాజీ ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డి , సల్కునూరు మాజీ ఎంపీటీసీ గడ్డం రాములమ్మ వెంకన్న తదితరులు కృతదేహాన్ని సందర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.



## కోవెల శ్రీ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

**పెనుబల్లి, నవంబర్ 10(జనంసాక్షి)**

పెనుబల్లి మండలం వి ఎం బజర్ హై స్కూల్ ఆవరణలో సోమవారం మేరా యువ భారత్ సహకారంతో కోవెల శ్రీ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బాలుర క్రీడాకారులకు కబడ్డీ బ్యాడ్మింటన్, షటిల్, రన్నింగ్ పోటీలను నిర్వహించారు, ఈ పోటీలలో తెలంగాణ జూనియర్ కాలేజ్ టేకులపల్లి మొదట బహుమతి సాధించగా, రెండో బహుమతి పెనుబల్లిగౌట్ జూనియర్ కాలేజ్ గెలుచుకుంది, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు, కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎం ఈ ఓ సత్యనారాయణ, గౌట్ కాలేజ్ ప్రిన్సిపల్ రత్నాకర్, ఫిజికల్ డైరెక్టర్ బండి రాము, కోచ్ అచ్యుత్, కోవెల శ్రీ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ సెక్రటరీ కే కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## హై కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి పంపిణీ

**మధిర, నవంబర్ 10 (జనంసాక్షి ):**

ఈ నెల 12,13 తేదీలలో మధిర టివిఎం పాఠశాలలో జరగనున్న ఖమ్మం జిల్లా స్థాయి పాఠశాలల వాలీబాల్ క్రీడా పోటీలకు సంబంధించిన వాలీబాల్ పోల్స్, వాలీబాల్స్‌తో పాటు విజేతలకు మెమెంటో ల ను స్థానిక హై కేర్ హాస్పిటల్స్‌కు చెందిన డాక్టర్ నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి లు సోమవారం నిర్వాహకులకు అందజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఈ పోటీల్లో ఖమ్మం జిల్లాలోని 21 మండలాల నుండి అండర్%-%14, అండర్%-%17 బాల, బాలికల విభాగాల్లో సుమారు 800 మంది విద్యార్థులు, 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని తెలిపారు. హై కేర్ హాస్పిటల్స్ క్రీడాభివృద్ధికి చేసిన సహకారాని కి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాటూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, సి.హెచ్. శ్రీహరి, మధిర మండల వ్యాయామ ఉపాధ్యాయులు వై. చిన్ని, జి. నరసింహారావు, బి. చైతన్య, అలాగే డాక్టర్ వై. కోటారెడ్డి పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నాయకుడు

## సత్తిరెడ్డికి సతీ వియోగం

### గుండెపోటుతో తంగేళ్ళ మాధవి ఆకస్మిక మృతి



**వేములపల్లి నవంబర్ 10 (జనంసాక్షి)**

వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తంగేళ్ల సత్తిరెడ్డి సతీమణి తంగేళ్ల మాధవి సోమవారం గుండెపోటుకు గురై ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది. మాధవి మరణ వార్త తెలిసిన పలువురు నాయకులు ఆమె మృతదేహాన్ని సందర్శించి మాధవి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు.

## ఆరుగురు దొంగల అరెస్ట్

### 03 బైకులు 01 బంగారు చైన్, 01 పుస్తెలతాడు, 07 సెల్ ఫోన్లు స్వాధీనం

**చౌటుప్పల్, నవంబర్ 10 (జనంసాక్షి)**

చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దోపిడీలు, దొంగతనాలు, దౌర్జన్యాలకు పాల్పడిన ఆరుగురు దొంగల ముఠాను చౌటుప్పల్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీరప్పగడ్డ, వలిగొండకు చెందిన కల్లెం శ్రీను, నాగిరెడ్డిపల్లి కి చెందిన దంతూరి పవన్,చౌటుప్పల్ కు చెందిన కళ్యాణ్ సాయికుమార్, వలిగొండ కు చెందిన గడికే భరత్, చౌటుప్పల్ కు చెందిన కామాదుల భరత్, పస్తం మల్లేష్ ముఠాగా ఏర్పడి దొంగతనాలు, దౌర్జన్యాలు చేస్తున్నారు. ముఠా సభ్యులను పోలీసులు సోమవారం పట్టుకున్నారు.వారి వద్ద నుండి పోలీసులు మూడు మోటార్ బైకులు, ఒక బంగారు చైను, ఒక పుస్తెల తాడు, ఏడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు.వలిగొండ మండలానికి చెందిన బాధితుడు బి.రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బొడ్డు సక్కుబాయి భౌతిక కాయానికి నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్ గింజల నర్సిరెడ్డి

**కామేపల్లి, నవంబర్ 10 (జనంసాక్షి):**

కామేపల్లి మండలం పరిధిలోని గోవింద్రాల బంజారా గ్రామపంచాయితి కి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు సునీత అత్త మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు లక్ష్మీనారాయణ తల్లి అయిన బొడ్డు సక్కుబాయి(74)గత కొన్ని రోజులు గా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం సాయ ఓంత్రం నాలుగు గంటలకు మరణించారు. విషయం తెలిసిన వెంటనే కామేపల్లి మండల మాజీ జెడ్పిటిసి సభ్యుడు జిల్లా కాంగ్రెస్ నాయకులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావుసింగ్ గోవింద్రాలకు చేరుకొని మృతు రాలి భౌతికకాయంపై పూలమాల ఉంచి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఇన్నాళ్లు పెద్ద దిక్కుగా ఉన్న ఆ కుటుంబానికి ఆమె లేని లోటు తీర్చలేనిదని విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ మాలోత్ సరిరాం నాయక్, మేకపోతుల మహేష్, సోమనబోయిన మల్లికార్జున్, మాజీ ఎంపీటీసీ గబ్రు నాయక్, బాదావత్ నాగరాజు,చల్ల మల్లయ్య, రాయబరపు కవి రాజు,ఆలోత్ లక్కు, వంగూరి శ్రీను,ఇమామ్, మోహన్ వినోద్ రాజేష్, శంకర్ నాయక్,లాకావత్ బిచ్చు.గుడవర్తి రామారావు. మంద రాములు. తదితరులు పాల్గొన్నారు.



## సమీకృత మార్కెట్లో నాన్ వెజ్ షాపులు ప్రారంభం

**మధిర, నవంబర్ 10 (జనంసాక్షి):**

మధిర పట్టణంలో సమీకృత కూరగాయల మార్కెట్ నందు నూతనంగా నిర్మించిన నాన్ వెజ్ (చికెన్, మటన్) షాపులను మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటి బండ్ల సత్యంబాబు ప్రారంభించారు. ఎంతోకాలంగా రోడ్ల పక్కన నాన్,వెజ్ షాపులు పెట్టుకుని ఇబ్బంది పడుతున్న వారికి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ చూపి సమీకృత కూరగాయలు మార్కెట్ నందు శాశ్వతంగా నాన్ వెజ్ మార్కెట్ కోసం షాపులు ఏర్పాటు చేయించారు. షాపుల యజమానులు ఎంతో కాలంగా ఇబ్బంది పడుతున్న మాకు మల్లు భట్టి విక్రమార్క శాశ్వత పరిష్కారం చూపారని ఆనందం వ్యక్త పరుస్తూ మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ షన్ను, పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.





## గ్రామాల్లో కుక్కలు కోతుల బెడదను నివారించండి

- ❑ప్రజలను రక్షణ కల్పించండి
- ❑సహాయక చర్యలు తీసుకోండి
- ❑సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత
- ❑సిపిఎం పార్టీ మండల మాజీ కార్యదర్శి బాధాత్ శీను నాయక్



**కామేపల్లి,నవంబర్ 10 (జనంసాక్షి):-**

గ్రామాల్లో కుక్కలు కోతుల బెడదను నివారించి వాటినుండి ప్రజలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిడివో జి రవీందర్ కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం మాజీ మండల కార్యదర్శి బాదావత్ శ్రీను మాట్లాడుతూ గ్రామాలలో కుక్కలు బాగా విపరీతంగా పెరిగిపోతున్నాయి కుక్కల మూలంగా చిన్నపిల్లలకు వృద్ధులు బజారుకు రావాలంటే భయాందోళన గురవుతున్నారని కుక్కలకి గ్రామాలలో ఆహారాలు దొరక ఏది దొరికితే అది తింటున్నాయని రోడ్లమీద ప్రయాణించే వాహనదారులకు అనుకోకుండా అడ్డం వచ్చి కిందపడి కాలు చేతులు విరగొట్టుకుంటున్నారని అన్నారు. మధ్య కాలంలో గ్రామాల్లో కొంతమంది కుక్కలు అడ్డ వచ్చి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయని కుక్కల వల్ల రానున్న రోజుల్లో ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయని ఆరోపించారు. కుక్కలతో పాటు కోతుల ఇబ్బందులు కూడా ఉన్నాయని చెప్పారు. ఈమధ్య కాలంలో డాక్టర్లు కుక్కల వల్ల రాబిన్ అనే వ్యాధి మనుషులకు సోకే అవకాశం ఉందని సోకుతుందని నివేదికరించి ఉన్నారని అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకునేటట్లు లేదని ఆరోపించారు.ఇప్పటికైనా కుక్కలను కోతులను నివారించే ప్రయత్నం చేసే ఆదేశాలను ప్రభుత్వాలు అధికారులకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అలాగే చికెన్ షాపు యజమానులపై కూడా చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ సెక్రెటరీ ఆదేశాలు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు చికెన్ షాపుల యజమానులు రోడ్లపై పొట్ట పేగులు తోళ్లు రాత్రిపూట పడేసి పోతున్నారని వాటిని తినడానికి వచ్చి కుక్కలు ప్రజలకు అడ్డు వచ్చి యాక్సిడెంట్ అయ్యే ప్రమాదం ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు ఆ పొట్ట పేగు తోలు రుచులకు కుక్కలు విపరీతంగా పెరిగాయని ఎక్కడ దొరకకపోతే మనుషులపై వస్తున్నాయని వారు అన్నారు. అదేవిధంగా కోతులను పట్టే ప్రయత్నం చేసి అడవులలో కోతులను వదిలేయాలని ప్రభుత్వాన్ని అధికారులను ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఎస్కే హుస్సేన్,రాయల సత్యనారాయణ, లావుడియా బావ్ సింగ్, శ్రీకాంత్,రామ తదితరులు పాల్గొన్నారు.